క్లుప్తంగా

రైతు ధర్నాను జయప్రదం చేయండి



డిచ్‌పల్లి: జిల్లాకేంద్రంలో ఈనెల 18న నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య పిలుపునిచ్చారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో శనివారం కార్యక్రమ కరపత్రాలను పంపిణీ చేసి, ప్రచారం నిర్వహించారు. భూమయ్య మట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించటంలో విఫలమవుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతుధర్నా నిర్వహిస్తున్నామని రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు జేపీ గంగాధర్, దేవస్వామి, సుప్రియ, రాణి, శాంతక్క, లక్ష్మీ పాల్గొన్నారు.

17న పెన్షనర్స్ డే సంబురాలు



నిజామాబాద్ నాగారం: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఈనెల 17న జాతీయ పెన్షన్స్ డే సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే సంబురాలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు తెలిపారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షనర్స్ డే సందర్భంగా రెండు రోజులపాటు ఆటల పోటీలను రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించే వేడుకలకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. పెన్షనర్లందరూ అధికసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్, ప్రసాద్ రావు, హమీదుద్దీన్, రాధా కిషన్, ప్రసాద్, సిర్ప లింగయ్య, డి లక్ష్మీనారాయణ, మధుసూదన్ పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి



నిజామాబాద్ సిటీ: దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించి జనాభా ఆధారంగా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలుచేయాలని బీఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నల్లా సూర్యప్రకాష్ అన్నారు. జిల్లాకేంద్రంలోని న్యూఅంబేడ్కర్ భవన్‌లో శనివారం పార్టీ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ జనాభాలో 65శాతం ఉన్న బీసీ కులాల వారు చట్టసభలకు ఎన్నికకావాలన్నారు. రాష్ట్రంలో బహుజన శ్రామికవర్గ ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం ద్వారా మాత్రమే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. నాయకులు సిద్ధిరాములు, లత, ఎంఎంగౌడ్, వనం సుధాకర్,పర్వతాలు,సునీల్ కుమార్, వడ్ల సాయి కృష్ణ, కళా, అరుణ, మహిమూద్, అంజనేయులు, అజయ్,సయ్యద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన వచనాలయం కమిటీ సభ్యులు



సుభాష్‌నగర్: నగరంలోని బాపూజీ వచనాలయం నూతన కమిటీ సభ్యులు శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేలను నూతన అధ్యక్షుడు గడ్డం భక్తవత్సలం ఆధ్వర్యంలో కమిటీ ప్రతినిధులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యేలు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యదర్శి మీసాల సుధాకర్‌రావు, కోశాధికారి గంగాధర్‌రావు, ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్, బోగ అశోక్, సంయుక్త కార్యదర్శి సాంబయ్య, దత్తాత్రి, కార్యవర్గసభ్యులు లక్కంరెడ్డి, కొవ్వూరి జగన్, అమంద్ విజయ్‌కృష్ణ, పుల్గం హన్మండ్లు, ఆరెట్టి లక్ష్మీనారాయణ, సంపత్, మహిపాల్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రుద్రప్రతాప్, మోహన్‌రావు, మహ్మద్ ఖయ్యూమ్, గోవింద్ ప్రసాద్, తదితరులు ఉన్నారు.



హాస్టల్స్‌లో సౌకర్యాలపై దృష్టిసారించాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- పలు గురుకులాలు, హాస్టల్స్‌లో నూతన డైట్‌మెనూ ఆవిష్కరణ

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం వసతిగృహాల్లో మౌలిక సౌకర్యాలపై దృష్టిపెట్టాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని న్యాల్‌కల్‌రోడ్‌లో గల ప్రభుత్వ బాలుర వసతిగృహాన్ని శనివారం ఆయన అదనపు కలెక్టర్ అంకిత్‌తో కలిసి సందర్శించారు. కాస్మెటిక్, డైట్‌చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. , మెస్‌చార్జీల్లో సగం వాటా కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డైట్‌చార్జీలు 40శాతం పెంచడం అభినందనీమన్నారు. నిత్యావసర సరుకులపై కూడా మరో 20శాతం పెంచే విధంగా పునరాలోచనల చేయాలని విజ్ఞప్తి చేశారు. హాస్టళ్లలో భోజనం కల్తీ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. పుస్తకాలు లేవని విద్యార్థులు, వార్డెన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, తన ట్రస్ట్ ద్వారా బుక్స్ పంపిణీ చేస్తానని హామీనిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, కార్పొరేటర్ సాయి వర్ధన్, నాయకులు స్వామి యాదవ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని బాలుర హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

డిచ్‌పల్లి మండలంలో..

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల/ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న కామన్ డైట్‌మెనూను డిచ్‌పల్లి సీఐ మల్లేష్ ప్రారంభించారు. విద్యార్థుల భోజనశాల, వంటగది, స్టోర్‌రూం, విద్యార్థులచే తయారుచేయబడిన నమూనాలను చూసి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సీఐ మల్లేష్, ప్రిన్సిపాల్ మాధవిలత, అధ్యాపకులు భోజనం చేశారు. అలాగే గురుకుల బాలుర మైనారిటీ పాఠశాలలో నూతన డైట్ మెనూను రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.



మునిపల్లి జ్యోతీబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నూతన డైట్ మెనూను ఎస్సై రామ్, సిరికొండలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి, ఉప తహసీల్దార్ ప్రవీణ్ ప్రారంభించారు. హెచ్‌ఎం భోజరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో డైట్‌మెనూను ఆవిష్కరిస్తున్న సీఐ మల్లేష్, టీచర్లు

జక్రాన్‌పల్లి మండలంలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి జ్యోతిబా పూలే మహిళా డిగ్రీ కళాశాలలో నూతన డైట్ మెనూను ఎంపీడీవో సతీష్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ అనుషా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలకేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన డైట్ మెనూను ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రిన్సిపల్ రమేష్ కుమార్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్: మండలంలోని కంజర్ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో ఐఎఫ్‌ఎస్ నవీన్‌రెడ్డి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంతకు ముందు ప్రభుత్వ కొత్త మెనూ బ్రోచర్లను ఆవిష్కరించారు. నవీన్‌రెడ్డి మాట్లాడుతూ.. హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. గురుకుల బాలికల పాఠశాలలో తహసీల్దార్ రామేశ్వర్, మండలకేంద్రంలోని బీసీ వసతిగృహంలో ఎస్‌హెచ్‌వో యాదగిరిగౌడ్ నూతన డైట్ మెనూను ప్రారంభించారు.



ధర్మారం(బి) మైనారిటీ గురుకులంలో మాట్లాడుతున్న రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ



చీమన్‌పల్లి జ్యోతీబాపూలే పాఠశాలలో..



కంజర్ జ్యోతీబాపూలే గురుకుల పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారులు



ఇందల్వాయిలోని ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న టీచర్లు



మునిపల్లిలో..


ఆధ్యాత్మికం

ధనుర్మాస కరపత్రాల ఆవిష్కరణ



నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ దేవస్థానంలో శనివారం ధనుర్మాస కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అనంతరం ఇదివరకు ఈవోగా పనిచేసిన శ్రీరాంరవీందర్‌గుప్తాకు ఇన్‌చార్జి సహాయ కమిషనర్ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఆలయ అర్చకులు నాగరాజా చారి, జయరాజ్ జోషి, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



నిజామాబాద్ రూరల్: నగరంలోని వినాయక్‌నగర్ పంచముఖి హనుమాన్ ఆలయంలో శనివారం ఇందూర్ హైందవ సేవ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన నిర్వహించారు. ఈసందర్భంగా సమితి అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. హిందువులందరూ సంఘటితంగా ఉండి హైందవ సమాజాన్ని పెంపొందించాలని అన్నారు. కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దత్త జయంతి ఉత్సవాలు



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం గ్రామ శివారులోగల శ్రీదత్త నిర్మలాశ్రమాలయంలో దత్త జయంతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేక కార్యాక్రమలు నిర్వహించారు. పళర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ, ఆశ్రమ వ్యవస్థాపకులు సంబయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

దత్తాశ్రమంలో..



నగరంలోని సద్గురుదామం ధార్మిక సేవా సంస్థ దత్తాశ్రమంలో దత్త జయంతి సందర్భంగా శనివారం సాయంత్రం నుంచి ఆదివారం సాయంత్రం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక శాశ్వత చైర్మన్, దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాసు స్వామిజీ పేర్కొన్నారు. నేడు జరిగే కార్యక్రమాల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్ నీతూకిరణ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని వెల్లడించారు. అలాగే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

లింగేశ్వర ఆశ్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూజలు



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం లింగేశ్వర ఆశ్రమంలో శనివారం కృష్ణ పిట్ల మహారాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, జెడ్పీటీసీ గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, అశోక్, బానోత్ గోపాల్‌నాయక్, రాయడి బాల్‌రాజ్, అనూష లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

భక్తులకు అన్నదానం



నిజామాబాద్ రూరల్: నగరంలోని అభయ వీర హనుమాన్ మందిరం కమిటీ హాల్‌లో శనివారం అక్షర భారతి పాఠశాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. పాఠశాల యజమాని దాసరి రమేశ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజమౌళి గుప్తా, కోశాధికారి హనుమాండ్లు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- రామడుగు ప్రాజెక్ట్ నుంచి యాసంగి పంటలకు నీటి విడుదల

ధర్పల్లి: ప్రతి రైతుకు యాసంగి పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని రామడుగు ప్రాజెక్ట్ నుంచి కుడి, ఎడమ కాలువల ద్వారా శనివారం యాసంగి పంటలకు నీటిని విడుదల చేశారు. ముందుగా ప్రాజెక్టు కట్టపై ఉన్న మైసమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకున్న గత బీఆర్ఎస్ పాలనలో రామడుగు ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అంతకుముందు ధర్పల్లి గ్రామ శివారులోని మద్దూల్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవం, నడిమితండాలో గిరిజనులు నూతన నిర్మించిన ఆలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నాయకులు ఆర్మూర్ బాలరాజ్, చెలిమేల నరసయ్య , మిట్టపల్లి గంగారెడ్డి మనోహర్ రెడ్డి, సుభాష్ భగవాన్ రెడ్డి రాములు తదితరులు పాల్గొన్నారు.



రామడుగు ప్రాజెక్టు నుంచి నీటిని వదులుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో గల జగదాంబదేవి, సేవాలాల్ ఆలయంలో అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే భూపతిరెడ్డి రూ.4లక్షల నిధులు మంజూరు చేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యేను కలిశారు. నిధుల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే వారికి అందజేశారు. మరో ఆరు లక్షలు త్వరలో మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గజన్‌లాల్, క్యాషియర్ రాజు, మోహన్, సూర్య, మంగులాల్, మోతీసింగ్, దేవిదాస్, మహిపాల్ పాల్గొన్నారు.

108 అంబులెన్స్ ప్రారంభం

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లిలో శనివారం మూడు 108 అంబులెన్స్‌లను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం 108 అంబులెన్స్‌లు జక్రాన్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి మండలాలకు చెందిన ప్రజలకు సేవలందిస్తాయన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, 108 అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సుద్దపల్లిలో 108 అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సమస్యలను పరిష్కరించండి

నిజామాబాద్ అర్బన్: నగరంలోని న్యాల్‌కల్ రోడ్డు వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నాయకులు కోరారు. ఈమేరకు వారు శనివారం అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణకు, అదనపు కలెక్టర్ అంకిత్‌కు వినతి పత్రం అందజేరు. హాస్టల్‌కు వెళ్లే దారిలో వీధిలైట్లు లేవని విద్యార్థులు భయపడుతున్నారని అన్నారు. నాయకులు రాకేష్, మహేష్ తదితరులు ఉన్నారు

హామీలను అమలు చేయాలి

నిజామాబాద్ అర్బన్: సమగ్ర శిక్ష ఉద్యోగులకు గతంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పీఆర్టీయూ నాయకులు అన్నారు. నగరంలో సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరసన దీక్షకు వారు శనివారం మద్దతు ప్రకటించారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అంకం నరేష్ మాట్లాడుతూ.. 2023లో హనుమకొండలో సమగ్రశిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని రేవంత్ రెడ్డి సందర్శించి, అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కావున సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. పీఆర్టీయూ ప్రతినిధులు శ్రీనివాస్‌గౌడ్, వెంకట రాజారెడ్డి, రమణ, ప్రసన్న పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	72,890		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	గాజరుగడ్డ	50	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	35	60	ఆలుగడ్డ	35	50
బీర్నీసుకాయ	35	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	30	60	గోబిపువ్వు	50	90
వంకాయ	10	20	బీట్‌రూట్	50	90
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	35	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప–2(తెలుగు)–1.30,7.00
స్క్రీన్-2	మిస్‌యూ(తెలుగు)–10.40 ,1.20,7.50,10.30
స్క్రీన్-3	పుష్ప–2(తెలుగు)–11.0,4.30,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప–2(తెలుగు)–10.00,2.05, 6.10,10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)–11.45 మిస్‌యూ(తెలుగు)–2.20 పుష్ప–2 (తెలుగు)–5.10 9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)–11.10 పుష్ప–2(హిందీ)– 2.20 6.25 10.30
స్క్రీన్-4	పుష్ప–2(హిందీ)–10.00 పని(తెలుగు) –2.05 మిస్‌యూ–5.10 10.35 ఫియర్(తెలుగు)– 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప–2 (హిందీ)
విజయ్	పుష్ప–2 (తెలుగు)

జాతీయ భావజాలాన్ని పెంపొందించాలి



మాధవనగర్ శివారులో ఏబీవీపీ అభ్యాసవర్గ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు



పాల్గొన్న విద్యార్థులు

నిజామాబాద్ రూరల్: విద్యార్థుల్లో జాతీయ భావజాలాన్ని పెంపొందించాలని ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి లవన్‌కుమార్‌జీ అన్నారు. మాధవనగర్ శివారులోని ఎస్ఎస్ఆర్ డిస్కవరి స్కూల్‌లో శనివారం ఏబీవీపీ విభాగ అభ్యాసవర్గ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా లవన్‌కుమార్‌జీ మాట్లాడుతూ.. 1949 జులై 9లో మొదలైన ఏబీవీపీ దేశం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు. ఏబీవీపీ అనేది విద్యార్థుల కోసమే కాకుండా దేశం కోసం కూడా ఎక్కడ భయపడకుండా ఏ స్వార్థం లేకుండా పనిచేసే అతిపెద్ద విద్యార్థి సంస్థ అని అన్నారు. ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయభావం నింపుతున్న ఏబీవీపీ కార్యక్రమాలను అభినందించారు. ఇందూరు విభాగ్ ప్రముఖ్ రెంజర్ల సరేష్, విభాగ్ సంఘటన మంత్రి రాజు సాగర్, జాతీయ కార్యవర్గ సభ్యులు శివకుమార్, నిర్మల్ జిల్లా ప్రముఖ్ నారి వినోద్, ఇందూరు జిల్లా ప్రముఖ్ తలండి ఈశ్వర్, సురేందర్‌రెడ్డి, వెంకటకృష్ణ, నాగరాజ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపిక

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఆనంద్ శనివారం తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులు నవనీత్, రాము, గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయురాలు ధనలక్ష్మీని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

బాలసదన్‌లో దుప్పట్ల పంపిణీ

నిజామాబాద్ నాగారం: నగరంలోని బాలసదన్ విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజేత (320డి) ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు, టీజీవో అధ్యక్షుడు అలుక కిషన్, చిట్టి నారాయణరెడ్డి, అమచీత్ కుమార్, ఉమాకిరణ్, సంజీవ్, సతీష్, జహనాబ్, కపిల్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

నిజామాబాద్ అర్బన్: ఉద్యోగులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవీటి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం బీసీటీయూ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. బీసీలకు క్రిమిలేయర్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. నాయకులు గోపాలకృష్ణ, రవికుమార్, రామకృష్ణ, రమణ, స్వామి, రమేష్, సతీష్ కుమార్, శంకర్, గంగయ్య, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మోపాల్: వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్‌హెచ్‌వో యాదగిరి గౌడ్ సూచించారు. మండలకేంద్రంలో శనివారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని 50మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి, జరిమానాలు విధించారు. ఎస్‌హెచ్‌వో మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాల పాటించకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఏఎస్ఐలు దయాక్‌సింగ్, రమేష్‌బాబు ఉన్నారు.